# డబుల్ ఇంజన్ సర్కార్ లో రోజుకు ఒక హత్య తప్ప.... అభివృద్ధి చేసింది. ఏమీ లేదు..!!

పులివెందుల, ఏప్రిల్ 28: – అక్షర టైమ్స్

కర్నూలు జిల్లా గుంతకల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త చిప్పగిరి లక్ష్మీనారాయణను దారుణంగా హత్య చేయడం దారుణం అని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని పిసిసి డెలిగేట్ వేలూరు శ్రీనివాస్ రెడ్డి అన్నారు తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గుంతకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త చిప్పగిరి లక్ష్మీనారాయణ ప్రయాణిస్తున్న కారును టిప్పర్ తో ఢీ కొట్ట దారుణంగా హతమార్చడం హేయమైన చర్య ఇది పిరికి పందుల దశ్చర్యలకు పరాకాష్ట అన్నారు. ఈ ఘాతుకానికి పాల్పడిన దుండగులను వెంటనే అరెస్ట్ చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు డబల్ ఇంజన్ సర్కార్ ప్రభుత్వంలోరోజు కొక డబుల్ మర్డర్ జరుగుతుందని రాష్ట్రంలో శాంతి భద్రతలు లోపించాయిఅన్నారు.. డబల్ ఇంజన్ సర్కార్లో హత్యలు .. తప్ప



రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన దాఖలాలు ఎక్కడ కనిపించలేదన్నారు.....

www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
వై.యస్.ఆర్.కడప జిల్లా/అన్నమయ్య జిల్లా

# క్రెడిట్ కార్డ్ వినియోగదారులు అప్రమత్తగా వ్యవహరించాలి జిల్లా పోలీస్..!!

- నిరుద్యోగ యువతీ, యువకులను కూడా ఉద్యోగాల పేరిట సైబర్ నేరగాళ్లు మోసం చేస్తున్నారు..
- క్రెడిట్ కార్డ్ వినియోగదారులు అప్రమత్తగా వ్యవహరించాలి..
- వినియోగదారులకు అనుమానం కలిగినట్లయితే తక్షణమే స్థానిక పోలీసులను సంప్రదించాలి...
- ఆన్ లైన్ లో డబ్బులు పోయినప్పుడు తక్షణమే 19 30 కి టోల్ ఫ్రీ ..నెంబర్ కు ఫిర్యాదు చేయండి

రాయచోటి ఏప్రిల్28:-అక్షర టైమ్స్ (బ్యూరో)

మీ క్రెడిట్ కార్డ్ పరిమితిని పెంచుతాం అంటూ కాల్ చేసే సైబర్ మోసగాళ్ళతో జాగ్రత్తగా విహరించాలి. ఉద్యోగాల పేరిట నిరుద్యోగులను కూడా మోసం చేస్తున్నారు...మీ క్రెడిట్ కార్డ్ పరిమితిని పెంచడానికి మీకు ఫోన్ కాల్ ద్వారా లేదా %వామీ% వస్తున్నట్లయితే, అది సైబర్ మోసగాళ్ళ పనై ఉంటుంది. వారి పట్ల జాగ్రత్తగా ఉండాలి. క్రెడిట్ కార్డ్ పరిమితిని పెంచే ఆఫర్తో సైబర్ మోసగాళ్ళు బ్యాంక్ ఉద్యోగిగా నటిస్తూ మాట్లాడి మిమ్మలను నమ్మించి %జఎఎ, వా??% మరియు ఇతర వివరాల వంటివి తెలుసుకొని క్రెడిట్ కార్డ్ హెరీల్డర్ డేటాను పొంది మీ క్రెడిట్ కార్డులో ఉన్న లిమిట్ ను ఖాళీ చేస్తారు. అటువంటి కాల్స్ వస్తే నమ్మకండి, మీ %జూా=ఙ, జఎఎ% నంబరు OTP వంటి వివరాలను ఎవ్వరికీ చెప్పవద్దు. ఇటువంటి సంఘటనలు జరిగిన వెంటనే ఆలస్య చేయకుండా www.cybercrime.gov.in లేదా 1930 నంబరు కు కాల్ చేసి రిపోర్ట్




చేయాలని ప్రజలకు జిల్లా పోలీసులు సూచించారు..

# రహదారి భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి...!!

- నేర సమీక్షా సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) .యం.వెంకటాద్రి

రాయచోటి, ఏప్రిల్.28:-అక్షర టైమ్స్ (బ్యూరో)

పోలీసు శాఖ పట్ల ప్రజల్లో విశ్వసనీయత పెంపొందేలా విధులు నిర్వర్తించాలని, జిల్లా ఇంచార్జి ఎస్పీ ఇ.జి.అశోక్ కుమార్ ఐపియస్ ఆదేశాల మేరకు, నేర సమీక్షా సమావేశంలో అదనపు ఎస్పీ (పరిపాలన) .యం.వెంకటాద్రి పోలీస్ అధికారులను ఆదేశించారు. రాయచోటి పోలీసు ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో నెలవారీ "నేర సమీక్షా" సమావేశం రాజంపేట సబ్ డివిజన్ పోలీసు అధికారులకు నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీమాట్లాడుతూ..పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, ముఖ్యంగా గ్రేవ్ (తీవ్రమైన) కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని ఆదేశించారు. దర్యాప్తులో నాణ్యత పెంచాలని, శాస్త్రీయ ఆధారాలను సేకరించడంపై దృష్టి పెట్టాలని సూచించారు. నేరస్తులకు శిక్ష పడేలా పటిష్టమైన సాక్ష్యాధారాలతో చార్జ్ షీట్లను నిర్ణీత గడువులోగా కోర్టులో దాఖలు చేయాలని స్పష్టం చేశారు. దొంగతనాలు, ముఖ్యంగా రాత్రి సమయాల్లో జరిగే నేరాలను అరికట్టడానికి బీట్ పోలీసులు, రక్షక్ బృందాలు అప్రమత్తంగా ఉండాలని, గస్తీ ముమ్మరం చేయాలని సూచించారు. రహదారి భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని, తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్స్) గుర్తించి పరిష్కార మార్గాలు చూడాలని తెలిపారు. సైబర్ నేరాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని, ఆన్‌లైన్ మోసాల బారిన పడకుండా అవగాహన కల్పించాలని సూచించారు. ఎర్రచందనం అక్రమ రవాణాను పూర్తిగా నిరోధించడానికి నిఘా పెంచాలని, స్మగ్లర్లపై కఠిన



చర్యలు తీసుకోవాలని ఆదేశించారు."ప్రజా సమస్యల పరిష్కార వేదిక " కార్యక్రమానికి వచ్చే ఫిర్యాదులను స్వీకరించి, వాటిపై తక్షణమే విచారణ జరిపి, బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని సూచించారు. పోలీసు శాఖ పట్ల ప్రజల్లో విశ్వసనీయత పెంపొందేలా విధులు నిర్వర్తించాలన్నారు. మహిళలు, బాలికలు, బలహీన వర్గాలపై జరిగే నేరాల పట్ల మరింత సున్నితంగా వ్యవహరించాలని, వారికి భరోసా కల్పించాలని తెలిపారు. సీసీటీఎన్ఎస్ వంటి సాంకేతిక వేదికలను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని, క్రైమ్ మ్యాపింగ్ ద్వారా నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై దృష్టి పెట్టాలని సూచించారు. పోలీసు అధికారులు, సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని, ప్రజలతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో, రాజంపేట ఏఎస్పీ.మనోజ్ రామనాథ్ హెగ్డే ఐపియస్ సీఐలు, ఎస్ఐ లు పాల్గొన్నారు.

# సిద్ధవటం...మద్దూరు, అటవీ బీట్లలో మంటలను అదుపులోకి తీసుకొచ్చిన అటవీ శాఖ సిబ్బంది..!!

సిద్ధవటం ఏప్రిల్ 28:- అక్షర టైమ్స్

వైఎస్ఆర్ జిల్లా.సిద్ధవటం ఫారెస్ట్ రేంజ్ పరిధిలో సిద్ధవటం, మద్దూరు, అటవీ బీట్లలో అడవికి ఆకతాయిలు నిప్పు పెట్టడంతో అటవీ శాఖ సిబ్బంది ఫారెస్ట్ రేంజ్ అధికారి,కళావతి ఆధ్వర్యంలో బ్లోయర్స్, చెట్ల కొమ్మలు, వాటర్ పంపులు, ఉపయోగించి అడవి ప్రాంతంలో కొండ నిప్పులు అదుపులోకి తీసుకొచ్చారు

ఈ సందర్భంగా మండల కేంద్రమైన సిద్ధవటం అటవీ శాఖ కార్యాలయంలో ఫారెస్ట్ రేంజ్ అధికారి కళావతి ఆదివారం మాట్లాడుతూ ఫారెస్ట్ రేంజ్ పరిధి సిద్ధవటం మద్దూర్ బీట్ అటవీ ప్రాంతంలో కొంతమంది ఆకతాయిలు నిప్పు పెట్టడంతో కొండ ప్రాంతంలో మంటలు ఎగిసిపడుతున్నట్లు సమాచారం రావడంతో మా సిబ్బంది అప్రమత్తమై అటవీ కొండప్రాంతాల్లోఎగసిపడుతున్న మంటలను వాటర్ పంపులు, చెట్ల కొమ్మలు బ్లోయర్స్



ఉపయోగించి మంటలను పూర్తిగా అదుపులోకితీసుకొచ్చారని,వన్యప్రాణుల సంరక్షణ కొరకై,అటవీ కొండ ప్రాంతం పచ్చదనం తోఉండేటట్లు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని అటవీ ప్రాంత మైన కొండ ప్రాంతాలలో కొండకు నిప్పు పెట్టడం వల్ల వన్యప్రాణులు



అంతరించిపోయే ప్రమాదం ఉందని వన్యప్రాణుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత వహించాలని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజర్ ఓబులేసు సెక్షన్ ఆఫీసర్ సురేష్ బాబు ఎఫ్ బి ఓ లు, పెంచల రెడ్డి, దీపిక,, మధు, ఆది విశ్వనాథ్, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్, హైమావతి, ఏబీవో నారాయణరెడ్డిఅటవీ సిబ్బంది పాల్గొన్నారు

# ప్రజా జీవనానికి ఇబ్బందులు కలగకుండా ఆకస్మిక తనిఖీ జిల్లా పోలీసు యంత్రాంగం..!!.

- ప్రస్తుతం దేశంలో జరుగుతున్న పరిణామాలను దృష్టిలో ఉంచుకొని జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ చేస్తున్న పోలీసులు..
- జిల్లాలోని రైల్వే స్టేషన్ లు, బస్టాండ్ లు, ముఖ్యమైన ప్రాంతాలలో పోలీసు జాగిలాలు, బాంబు స్క్వాడ్ బృందాలతో విస్తృత తనిఖీలు..

నేర నియంత్రణ శాంతిభద్రతల పరిరక్షణ కోసమే ఈ తనిఖీలు..

రాయచోటి, ఏప్రిల్ 28:- అక్షర టైమ్స్ (బ్యూరో)

అన్నమయ్య జిల్లా ఇంచార్జి ఎస్పీ ఇ.జి. అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాలమేరకు, జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) .యం.వెంకటాద్రి సూచనల మేరకు, ప్రస్తుతం దేశంలో జరుగుతున్న పరిణామాలను దృష్టిలో ఉంచుకొని అన్నమయ్య జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ కొరకు మరియు నేరాలను నియంత్రించుటకు, ప్రజలకు పోలీసులు రక్షణగా ఉన్నారనే భరోసా కల్పించేందుకు విస్తృత తనిఖీలతో స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. అనుమానాస్పద వ్యక్తులు తారసపడితే వెంటనే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని పోలీస్ అధికారులు తెలియజేశారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ ల



పరిధిలలో ఆయా పోలీస్ అధికారులు వారి సిబ్బంది సహాయంతో రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, ముఖ్యమైన కూడళ్ళు, జిల్లాలోని నేషనల్ హైవేస్, బోర్డర్‌చెక్పోస్టులు ,లాడ్జిలు మరియు అన్ని ముఖ్యమైన ప్రాంతాలలో విస్తృతంగా తనిఖీలు, మరియు వాహన తనిఖీలు నిర్వహించడం జరిగింది. అనుమానాస్పద వ్యక్తుల ఆధార్ కార్డులను కూడా తనిఖీ చేయడం జరిగింది. ముఖ్యంగా పోలీసు జాగిలాలు మరియు బాంబు స్క్వాడ్ బృందాలతో రైల్వే స్టేషన్ బస్టాండ్లలో నిషేధిత వస్తువులు గంజాయి, అక్రమమద్యం, పేలుడు పదార్థాలు, మొదలగు వాటిని అక్రమ రవాణాను అరికట్టేందుకు





తనిఖీలు చేయడం జరిగింది. ఈ ఆకస్మిక తనిఖీలలో సబ్ డివిజన్ పోలీసు అధికారులు సిఐలు, ఎస్ఐలు, ఆర్మ్ డ్ రిజర్వ్ పోలీసు బలగాలు, స్పెషల్ పార్టీ సిబ్బంది, పోలీసు సిబ్బంది హెూంగార్డులు పాల్గొన్నారు.

# కొండాపురం కార్ ఓనర్స్, డ్రైవర్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో గాయపడిన డ్రైవర్ కు ఆర్థిక సహాయం..!!

కొండాపురం, ఏప్రిల్ 28:- అక్షర టైమ్స్

పులివెందుల - వేంపల్లి ప్రధాన రహదారిలో గత ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో స్కార్పియో వాహనం టైరు పగిలి బోల్తా పడి న సంఘటనలో కొండాపురం గ్రామానికి చెందిన డ్రైవర్ అశోక్ కి గాయాలయ్యాయి. ఈ సందర్భంగా కొండాపురం కార్ ఓనర్స్, డ్రైవర్ అసోసియేషన్స్ మెరుగైన వైద్య ఖర్చుల కోసం ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు.మేమంతా మీకు అండగా నిలబడతామని డ్రైవర్ అశోక్ కు ధైర్యంగా ఉండాలని సూచించారు..అనంతరం వారు మాట్లాడుతూ... డ్రైవర్ డ్యూటీ సమయంలో ఏదైనా.. ప్రమాదం జరిగినట్లయితే రాష్ట్ర ప్రభుత్వము తక్షణమే ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించేలా రాష్ట్ర ప్రభుత్వం సదుపాయాన్ని కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో బాబు, ఇమామ్ బాషా, అశోక్, రఫీ మణి తదితరులు పాల్గొన్నారు.



# అనుమానితులు ఎవరైనా కనిపిస్తే పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వండి..!!

ఎర్రగుంట్ల, ఏప్రిల్ 28:- అక్షర టైమ్స్

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ నరేష్ బాబు అన్నారు.సోమవారం తెల్లవారుజామున వైయస్సార్ జిల్లా ఎర్రగుంట్ల మండలం ప్రకాష్ నగర్ నగర్ లోని తమ సిబ్బందితో కలిసి నాకాబందీ నిర్వహించారు.కాలనీలో అనుమానితులు ఎవరైనా కనిపిస్తే పోలీసులకు



వెంటనే సమాచారం ఇవ్వాలని, ప్రజల భద్రత, విఘాతం కలగకుండా ఉండేందుకే నాకాబందీ చేపడుతున్నామని తెలిపారు.

చెడు వ్యసనాలకు బానిస కావద్దని ప్రజల భద్రత కోసమే పోలీసులు ఉన్నారని, మీరందరూ పోలీసులకు సహకరించాలని కాలనీ స్థానిక ప్రజలకు తెలియజేశారు...ఈ కార్యక్రమంలో తాళ్ల పొద్దుటూరు సిఐ రఫీ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# డిప్యూటీ స్పీకర్ పదవి నుండి రఘురామ కృష్ణంరాజు ను తొలగించాలి..!!

- సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారి ,మనోహర్, శ్రీనివాస ల రెడ్డి ,లక్ష్మీదేవిలు
- సిఐటియు డిమాండ్

జమ్మలమడుగు, ఏప్రిల్ 28 అక్షర టైమ్స్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఉండి నియోజకవర్గం అల్లూరి సీతారామరాజు నగర్ ప్రాంతంలో పేదల ఇండ్లను కూల్చివేసి రోడ్లపాలు చేసిన వారికి మద్దతు ఇచ్చిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ రావు పై అగౌరవంగా మాట్లాడిన డిప్యూటీ స్పీకర్ పదవికి అనర్హుడని సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారి ,మనోహర్, శ్రీనివాస ల రెడ్డి ,లక్ష్మీదేవిలు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా పేదలకు మంచి చేయాల్సినటువంటి ప్రజాప్రతినిది కూల్చేయమని చెప్పడం దుర్మార్గమని తెలిపారు. ఉన్నవాటిని అభివృద్ధి చేయాల్సింది పోయి తొలగించడం దారుణం అని తెలిపారు .పేదల పక్షాన సిపిఎం పార్టీ నిరంతరం పేదల పక్షాన పని చేస్తుందని తెలిపారు.వారికి జరిగిన అన్యాయాలపైఅడిగితే ,దుర్భసలాడడం



సరైనది కాదని తెలిపారు. ఉండి ఎమ్మెల్యే , డిప్యూటీ స్పీకర్ పేదలకు మంచి చేయకపోగా, రోడ్డు పాలు చేయడం సరైంది కాదన్నారు. కనుక రాజ్యాంగ బద్ధ పదవిలో ఉంటూ, అన్ పార్లమెంట్ లాంగ్వేజ్ ఉపయోగించి అగౌరవంగా మాట్లాడిన డిప్యూటీ స్పీకర్ పదవికి అనర్హుడని తెలిపారు .

# మే 11న కడప ఆర్టీసీ డిపో నుంచి గోవా, ఊటీ, వేలాంగణి, అరుణాచలాని కి రెండు ప్రత్యేక బస్సులు ఏర్పాటు..!!

కడప, పేపర్ 28 :- అక్షర టైమ్స్

వేసవి సెలవుల దృష్ట్యా కడప ఆర్టీసీ డిపో నుంచి ప్రత్యేక బస్సు సర్వీసులను ఏర్పాటు చేసినట్లు డీఎం దిల్లేశ్వరరావు తెలిపారు. కడప డిపో నుంచి గోవా, ఊటీ, వేలాంగణి, అరుణాచలానికి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశామన్నారు. మే 9వ తేదీ గోవాకు ఇంద్ర



బస్సు సర్వీసు, ఊటీకి వయా బెంగళూరు, మైసూరు మీదుగా సూపర్ లగ్జరీ, వేలాంగణికి వయా నాగపట్నం మీదుగా ఇంద్ర బస్సులు బయలుదేరతాయని చెప్పారు. మే 11న కడప డిపో నుంచి అరుణాచలానికి రెండు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశామన్నారు. ప్రయాణికులు ముందస్తు రిజర్వేషన్ చేసుకోవచ్చని సూచించారు.

# రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ , ముందు టెట్ ను నిర్వహించాలి..!!




పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు. అంకన్న..

కడప, ఏప్రిల్.28:-అక్షర టైమ్స్బీరాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ ముందు టెట్ నిర్వహించి నిరుద్యోగ అభ్యర్థులను ఆదుకోవాలని పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న విజ్ఞప్తి చేశారు. కడప నగరంలోని పిడిఎస్ యు రాయలసీమ ప్రాంతీయ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ..ఇటీవల డీఎస్సీ విడుదల అవడంతో నిరుద్యోగులు సంతోషం వ్యక్తం చేశారని, ఈ తరుణంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ ఖచ్చితంగా టెట్ అర్హత సాధించాలనే నిబంధన డీఎస్సీ దరఖాస్తు చేసుకునేడానికి ఉందన్నారు.ఈ నిబంధన వల్ల ఈ విద్యా సంవత్సరం బిఈడి, డిఈడి వంటి పరీక్షలు ఉత్తీర్ణులైన విద్యార్థులైన, అభ్యర్థులు లక్షలాది మంది ఉన్నారని,గత సంవత్సరం అక్టోబర్ లో టెట్ నిర్వహించారని, డీఎస్సీ నిర్వహించలేదని, కేంద్ర ప్రభుత్వం మరియు పాఠశాల విద్య శాఖ నిబంధనల ప్రకారం ఏటా రెండుసార్లు టెట్ నిర్వహించాల్సి ఉండగా ఈ సంవత్సరం టెట్‌నిర్వహించకుండా డీఎస్సీ రాష్ట్ర విడుదల చేశారని కావున కూటమి ప్రభుత్వం స్పందించి డీఎస్సీ దరఖాస్తు గడువు పొడిగించి మళ్లీ టెట్ నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు జిల్లా నాయకుడు మహేష్ పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి..!!

క్షేత్రస్థాయిలో భారతీయ జనతా పార్టీ. ని బలోపేతం చేసేందుకు తమ వంతు బాధ్యతగా ప్రతి కార్యకర్త వ్యవహరించాలి..

విజయవాడ.//. వేంపల్లి, ఏప్రిల్. 28:- అక్షర టైమ్స్క్షేత్రస్థాయిలో భారతీయా జనతా పార్టీ ని బలోపేతం చేయాలని ఎమ్మెల్సీ సోమువీర్రాజు తెలిపినట్లు భాజపా కడప జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ చెప్పారు. ఈ మేరకు విజయవాడ భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఎమ్మెల్సీ సోమువీర్రాజు ను జిల్లా కార్యదర్శి అరకట వేముల హరినారాయణ తో కలసి ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశప్రజల ప్రయోజనాలను,వికసిత్ భారత్ ను దృష్టిలో ఉంచుకుని ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఆయన చెప్పినట్లు చెప్పారు. అమరావతి అభివృద్దే %చీణూ% లక్ష్యమని చెప్పారు. వక్ఫ్ బోర్డు చట్ట సవరణ 2025 పై ముస్లిం సోదరులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించినట్లు చెప్పారు.



## అప్స రాష్ట్ర మహిళా విభాగం జాయింట్ సెక్రెటరీగా మూలే విజయలక్ష్మి



దువ్వూరు,ఏప్రిల్28.అక్షర టైమ్స్:-
ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ పాఠశాలల సంఘం నూతనంగా ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి మహిళా విభాగంలో దువ్వూరు మండలం గుడిపాడు గ్రామానికి చెందిన శ్రీ శంకరాచార్య హై స్కూల్ మరియు శ్రీ ఆదర్శ విద్యా సంస్థల ప్రిన్సిపల్ శ్రీమతి మూలె.విజయలక్ష్మి ఎన్నికైనట్లు అప్సా %ూూూూూూ% రాష్ట్ర అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం రాజు ఒక ప్రకటనలో తెలిపారు .నిన్న విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి కౌన్సిల్ సమావేశంలో మూల విజయలక్ష్మి విద్యారంగంలో గత 20 సంవత్సరాలుగా ఉన్నటువంటి అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని ఆమెకు ఈ పదవి ఇచ్చినట్టు వారు తెలిపారు .ఈ సందర్భంగా మూలే విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలను తన శక్తి మేరకు పరిష్కరించడంలో సహాయపడతానని తెలిపారు . మూలే విజయలక్ష్మి కి పదవి రావడం పట్ల పాఠశాల కరస్పాండెంట్ మూల రామ్మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు.

## కడప విద్యుత్ ఉద్యోగుల సామాజిక సేవ సంఘం KVUSSS తరపున

- రాజంపేట డివిజన్ ఆఫీసు నందు రాజంపేట ప్రజలకు,రహదారి బాటసారులకు చల్లని మజ్జిగ,చల్లని నీరు పంపిణీ







రాజంపేట,ఏప్రిల్28.అక్షర టైమ్స్:-
కడప విద్యుత్ ఉద్యోగుల సామాజిక సేవ సంఘం %ఖఎఖూూూ% తరపున రాజంపేట డివిజన్ ఆఫీసు ముందర చల్లని మజ్జిగ,చల్లని నీరు రాజంపేట ప్రజలకు మరియు రహదారి బాటసారులకు పంపిణీ చేయు కార్యక్రమం లో భాగంగా 26 వ రోజు తెలుగు నాడు విద్యుత్ కార్మిక సంఘం నుండి దొంతు శివయ్య,కె.సుబ్రహ్మణ్యం ,మరియు జి.శంకరయ్య,ఎల్.ఈశ్వర్ రాజు ఏ ఈ దొంతు అఖిల్ బాబు జె ఈ శివ,లక్ష్మీ రెడ్డి ఎస్పిఎం కృష్ణయ్య, మరియు %ఖఎఖూూూ% కమిటీ సభ్యులు ఇ.శ్రీహరి, ఎస్ వెంకటసుబ్బయ్య చల్లని మజ్జిగ మరియు చల్లని నీరు పంపిణీ చేయడం జరిగినది. కడప విద్యుత్ ఉద్యోగుల సామాజిక సేవ సంఘం రాజంపేట డివిజన్ అక్షర టైమ్స్ పత్రికకు తెలియపరిచారు.

## మచిలీపట్నంలో మంత్రులు కొల్లు రవీంద్ర, బీసీ జనార్దన్ రెడ్డి పర్యటన



అమరావతి. 28.04.25. అక్షర టైమ్స్:-
- APS RTC చైర్మన్ కొనకళ్ల నారాయణరావు , మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యతో కలిసి పోర్టును పరిశీలించారు
- పోర్టు అధికారులను అడిగి నిర్మాణ స్థితిని గురించి తెలుసుకున్నారు.
- పోర్టు నిర్మాణ స్థితిగతుల్ని ప్రజలకు తెలియజేయడంతో పాటుగా, వేగవంతం చేయడం కోసం నిత్యం పరిశీలించాల్సిన అవసరం ఉంది.
- ముఖ్యమంత్రి గారు కూడా పోర్టు పనులపై చిత్తశుద్ధితో పరిశీలిస్తున్నారు
- ఇప్పటి వరకు 4 బెర్తుల పనులు, రోడ్డు పనులు, విజయవాడకు అనుసంధానించే పనులు 43% పూర్తయ్యాయి.
- గేట్ వే ఆఫ్ అమరావతిగా బందరు పోర్టు మారేందుకు అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి
- ఇన్లాండ్ వాటర్ వేస్ అభివృద్ధి చేయడం ద్వారా అమరావతి నిర్మాణంలో కూడా పోర్టు భాగస్వామిగా మారబోతోంది
- పోర్టు పనులు త్వరగా పూర్తి చేయడం ద్వారా పోర్ట్ బేస్డ్ ఇండస్ట్రీలు కూడా ఎక్కువగా మచిలీపట్నంలో ఏర్పడేందుకు అవకాశాలు ఉంటాయి.
- మరోవైపు బందరులో టూరిజం హబ్ ఏర్పాటు పనులు చేస్తున్నాం - సర్క్యూట్ టూరిజం అభివృద్ధి చేసి ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంచేందుకు ప్రణాళికలు రచిస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.

## తన భూమిని తనకిప్పించాలని కలెక్టర్ కు ఫిర్యాదు

**- వడ్డీ భోగ్యానికి పెడితే వశం చేసుకున్నాడు అంటున్న కుమార్**

**- అక్షర టైమ్స్ పత్రికకు విన్నవించారు**



రాజబోయన కుమార్

పుల్లంపేట,ఏప్రిల్28.అక్షర టైమ్స్:-
బ్రతకలేక బావిలో పెడితే కప్పులు కళ్ళు గుడ్లు తిన్న సామెతగా,ఒక రైతు కష్టకాలంలో బ్రతకలేక తన భూమిని మరో కౌలు రైతు వద్ద పెడితే, ఆ కౌలు రైతు తన పలుకుబడిని ఉపయోగించుకొని, ఆ భూమిని తన సొంతం చేసుకున్న సంఘటన పుల్లంపేట మండలం దండ్లోపల్లి గ్రామంలో, చోటుచేసుకున్నది పుల్లంపేట మండలం సీతారాంపేట గ్రామానికి చెందిన రాజ బోయిన కుమార్ అనే రైతుకు దందండ్లోపల్లి పొలాల్లో సర్వే నంబర్ 9 బి5,ఖాతా నంబర్ 286 లో రెండు ఎకరాలు మెట్ట పొలం పట్టా ఇచ్చారు. దానిని ఆ రైతు సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. కొంతకాలం తర్వాత ఆ రైతు జబ్బుల పడి పొలం సాగు చేయకపోవడంతో, ఇది గమనించిన స్థానిక గ్రామస్తుడు ఎర్రగుండ్ల నారాయణమూర్తి ఆ పొలం సొంతదారుడు కుమార్ వద్దకు వచ్చి తన వద్ద అతని పొలాన్ని వడ్డీ బోగ్యానికి పెడితే డబ్బులు ఇస్తారని చెప్పారు. దాంతో ఆ రైతు కష్ట కాలంలో చేసేది లేక తన పొలాన్ని కౌలు రైతుకు వడ్డీ బోగ్యానికి పెట్టి, అతని వద్ద 60 వేల రూపాయలు తీసుకున్నారు. కొంతకాలం తర్వాత ఆ పొలం సొంతదారుడి పేరుమీదనే ఉన్నది. ప్రభుత్వం ద్వారా వస్తున్న రైతు భరోసా, కిసాన్ సామాన్ నిధి వంటి ప్రభుత్వ సహాయ సహకారాలు గత ఏడాది జూన్ మాసం వరకు ప్రభుత్వ రాయితీలన్నీ రైతుకు అందుతుండేవి. కాగా ఇటీవల కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన కిసాన్ సమ్మాన్ నిధి డబ్బులు రైతు ఖాతాకు జమ కాకపోవటంతో, రైతు తన భూమి ఆన్లైన్లో చెక్ చేశారు. ఆ భూమి వడ్డీ భోగ్యానికి పెట్టుకున్న రైతు తన భార్య పేరు మీద మార్చుకుని ఉన్నాడు .ఈ విషయమై ఆ రైతు రాజబోయిన కుమార్ స్థానిక తాసిల్దార్ వారికి గత గ్రామ రెవెన్యూ సదస్సు లో వివరించారు. అయినా తాసిల్దారు వారు స్పందించకపోవడంతో, సోమవారం రైతు రాజబోయిన కుమార్ తనకు జరిగిన అన్యాయాన్ని నివారించి న్యాయంచేయాలని కలెక్టర్ వారికి సమర్పించిన అర్జీ లో పేర్కొన్నారు. ఈ విషయంలో విచారించి న్యాయం చేస్తారని కలెక్టర్ వారు బాధితులకి హామీ ఇచ్చినట్లు రైతు తెలియజేస్తున్నారు.

## అమరావతి పునర్నిర్మాణానికి మే 2న ప్రధాని మోదీ శంకుస్థాపన

- బాపట్ల నియోజకవర్గ పరిశీలకుడిగా ముక్కా రూపానంద రెడ్డి ని నియమించిన ముఖ్య మంత్రి నారా చంద్రబాబు బాబు నాయుడు

రైల్వే కోడూరు/బాపట్ల,ఏప్రిల్28.అక్షర టైమ్స్:-
అమరావతి పునర్నిర్మాణానికి మే 2న ప్రధాని మోదీ శంకుస్థాపన.బాపట్ల నియోజకవర్గ పరిశీలకుడిగా ముక్కా రూపానంద రెడ్డి ని నియమించిన ముఖ్య మంత్రి నారా చంద్రబాబు బాబు నాయుడు మే 2న అమరావతిలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటనను పురస్కరించుకొని, అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన జరగనుంది.ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి ఏపీ ప్రభుత్వం భారీ స్థాయిలో ఏర్పాట్లు చేపట్టింది. 5 లక్షల మందితో భారీ బహిరంగ సభ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తవుతున్నాయి.ఈ నేపథ్యంలో బాపట్ల నియోజకవర్గానికి పరిశీలకుడిగా ప్రముఖ నాయకుడు, రైల్వే కోడూరు టీడీపీ పార్టీ ఇంచార్జ్ మరియు కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి ని అధిష్టానం నియమించింది. ఈ బాధ్యతను స్వీకరించిన వెంటనే, ఈరోజు బాపట్ల టౌన్‌లోని, బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ తో కలిసి పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముక్కా రూపానంద రెడ్డి సభ విజయవంతం కోసం తీసుకోవలసిన చర్యలపై సుశ్రుతమైన మార్గదర్శనం అందించారు.పలు కీలక అంశాలపై నాయకులతో చర్చించారు.అమరావతి పునర్నిర్మాణం మన రాష్ట్రాభివృద్ధికి నూతన దిక్సూచి.ఈ మహత్కార్యానికి ప్రధాని నరేంద్ర మోదీ ఆశీర్వాదం లభించడం గొప్ప గౌరవం.ప్రతి కార్యకర్త ఈ సభ విజయవంతానికి తన వంతు కృషి చేయాలి. మన నియోజకవర్గం నుంచి మంచి మద్దతును చూపించాలి. ఇది మన బాధ్యత మాత్రమే కాదు, గౌరవమైన అవకాశం కూడా.సంఘటితంగా, శ్రద్ధతో పనిచేస్తే, ఈ సభను చారిత్రక విజయంగా మార్చగలము.అని రూపానంద రెడ్డి పేర్కొన్నారు.ఈ





సమావేశంలో బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ ఇతర ప్రముఖ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతం చేయడానికి ప్రతినాయకుడూ, ప్రతి కార్యకర్తా సమిష్టిగా పనిచేయాలని ముక్కా రూపానంద రెడ్డి పిలుపునిచ్చారు.

## శ్రీ బలిజపల్లి గంగమ్మ తల్లి జాతర మహోత్సవం లో పాల్గొన్న రాష్ట్ర టీడీపీ యువనేత ముక్కా సాయి వికాస్ రెడ్డి







ఓబులవారిపల్లి,ఏప్రిల్28.అక్షర టైమ్స్:-
ఒబులవారిపల్లి మండలం శివశంకరపురం గ్రామంలో బలిజపల్లి గంగమ్మ తల్లి జాతర మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు ఈ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా రైల్వే కోడూరు టీడీపీ పార్టీ ఇంచార్జ్ మరియు కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి తనయుడు రాష్ట్ర టీడీపీ యువనేత ముక్కా సాయి వికాస్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా శ్రీ గంగమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులతో మరియు భక్తులతో కలిసి జాతర వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ఎన్డీయే కుటమి నాయుకులు పాల్గొన్నారు.

# రాజధాని పనుల పున:ప్రారంభ కార్యక్రమానికి రైతులకు ఆహ్వానం

**- రైతుల రిటర్నబుల్ ప్లాట్లకు బ్యాంకుల ద్వారా రుణాలు**
**- గ్రామకంఠం పరిధిలో పట్టాలేని వారికి పట్టాలు మంజూరు**
**- అంతర్జాతీయ ఎయిర్ పోర్టుతో భూముల విలువ పెరుగుతుంది**
**- త్యాగాలు చేసిన రైతుల ప్రయోజనాలకు విరుద్ధంగా ఏ కార్యక్రమమూ ఉండదు**
**- అమరావతి రైతులతో సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడు**







అమరావతి, ఏప్రిల్ 28 అక్షర టైమ్స్:-
అమరావతి పనుల పున:ప్రారంభ కార్యక్రమానికి రావాలంటూ రాజధాని రైతులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆహ్వానించారు. మే 2వ తేదీ రాష్ట్ర చరిత్రలో కీలక మలుపుకాబోతుందని...రాజధాని నిర్మాణం రాష్ట్ర అభివృద్ధిలో కీలక అడుగు అవుతుందని సిఎం అన్నారు. రాజధాని రైతుల త్యాగం కారణంగానే నేడు ప్రపంచ స్థాయి రాజధాని నిర్మాణం చేసుకుంటున్నామని....ఎప్పటికీ రైతుల మంచి మనసును రాష్ట్ర ప్రజలు గుర్తుంచుకుంటారని అన్నారు. రాజధానిలో జరిగే ప్రతి కార్యక్రమం, పనుల్లో భాగస్వామ్యం కావాలని రాజధాని గ్రామాల రైతులను సీఎం చంద్రబాబు ఆహ్వానించారు. మే 2వ తేదీ ప్రధాని చేతుల మీదుగా క్యాపిటల్ పనుల రీ స్టార్ట్ కార్యక్రమం, రైతుల సాధకబాధకాలపై వారితో చర్చించారు. రాజధాని పరిధిలోని వివిధ గ్రామాల రైతులు ఉండవల్లిలోనివాసంలో ముఖ్యమంత్రి ఆహ్వానంతో సిఎంతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై రైతులతో సిఎం చంద్రబాబు చర్చించారు. అమరావతి రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు ప్రభుత్వం తిరిగి కేటాయించే ప్లాట్లకు బ్యాంకుల ద్వారా రుణం పొందేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అమరావతి దేవతల రాజధాని'2014లో రాజధాని ప్రకటన తర్వాత రైతులు భూములివ్వకుండా ఉండేందుకు వైసీపీ నేతలు అపోహలు సృష్టించి రెచ్చగొట్టారు. అయినా మాపై నమ్మకంతో రైతులు ముందుకొచ్చి 34 వేల ఎకరాలు ఇచ్చారు. రాష్ట్రం కోసం, మీ జీవితాలు బాగుపడతాయన్న ఉద్దేశంతో కొత్త నగర నిర్మాణానికి భూములు ఇచ్చారు. రాజధానికి భూములిచ్చిన రైతులు వైసీపీ ప్రభుత్వంలో తీవ్ర ఇబ్బంది పడ్డారు. వైసీపీ అధికారంలోకి వస్తే రాజధానిని కొనసాగిస్తామని చెప్పి తర్వాత మూడు రాజధానులు, స్మశానం, ఎడారి అని మాట్లాడారు. ఐదేళ్ల మీ పోరాటం, స్థలబలం కారణంగానే అమరావతిని ఏమీ చేయలేకపోయారు. దేవుతల రాజధాని కాబట్టే కదిలించలేకపోయారు. మే 2న రాజధాని నిర్మాణ పనులు పున:ప్రారంభానికి ప్రధాని మోదీ వస్తున్నారు. ప్రతిగ్రామం, ప్రతి ఇంటి నుంచి ఈ సభకు ప్రజలు తరలిరావాలి. మే 2 తరువాత రాజధాని నిర్మాణం వేగవంతం అవుతుంది. రైతులకు కేటాయించిన ప్లాట్లు కూడా అభివృద్ధి చేస్తాం" అని సీఎం చంద్రబాబు కోరారు. ఎయిర్ పోర్టు, స్టేడియం నిర్మాణంతో పెరగనున్న భూముల విలువరైతులతో సమావేశంలో రాజధాని అవసరాలకు అదనంగా భూసేకరణ అంశంపైనా చర్చ జరిగింది. ఈ విషయంలో రైతుల అపోహలను సిఎం నివృత్తి చేశారు. 'గతంలో హైదరాబాద్‌లోని శంషాబాద్ ఎయిర్ పోర్టు నిర్మాణానికి భూ సేకరణ జరిగినప్పుడు 5 వేల ఎకరాలు ఎందుకుని కొందరు ప్రశ్నించారు. కానీ ముందు చూపుతో సేకరించబట్టే ఇంటర్నేషన్ ఎయిర్ పోర్టు నిర్మాణంతో పాటు పెద్ద హోటళ్లు, మాల్స్ వచ్చి ఎకనమిక్ యాక్టివిటీ పెరిగింది. దీంతో అక్కడి చుట్టుపక్కల భూములకు విలువ పెరిగి రైతులకు మేలు చేకూరింది. అమరావతిలో కూడా అంతర్జాతీయ విమానాశ్రయం, క్రికెట్ స్టేడియం నిర్మాణాలకు మరికొంత భూమి అవసరం అవుతుంది. వీటి అవసరాలకు అనుగుణంగా భూమిని తీసుకోవాల్సి ఉంటుంది. రాజధాని కోసం స్వచ్ఛంధంగా భూములు ఇచ్చిన రైతుల అభీష్టానికి వ్యతిరేకంగా, వారికి నష్టం జరిగేలా ఏ కార్యక్రమం,నిర్ణయం ఉండదని సిఎం అన్నారు. 'కృష్ణానదిపై మరో మూడునాలుగు వారధిలు కూడా వస్తాయి. ఇన్నర్, ఔటర్ రింగ్ రోడ్లు వస్తాయి. ఇతర ప్రాంతాలకు కనెక్టవిటీ పెరుగుతుంది. రాజధాని విస్తరించి పెద్ద ఎత్తున సంస్థలు, పెట్టుబడులు వస్తాయి. అదనపు భూసేకరణ కారణంగా ఈ ప్రాంతంలో ధరలు పడిపోతాయనే అపోహలకు గురికావద్దు. నాకు, రైతులకు మధ్య దూరం ఉండదు. మీ ప్రయోజనాలకు విరుద్ధంగా ఏమీ జరగదు"అని సీఎం అన్నారు. రాజధాని ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన రైతుల త్యాగాలకు గుర్తుగా స్మారక చిహ్నం ఏర్పాటు చేయాలని రైతులు కోరగా...శాతవాహన కాలం నుంచి అమరావతి ఉద్యమం వరకు జరిగిన పరిణామాలన్నీ క్రోడీకరిస్తూ మ్యూజియం ఏర్పాటు చేస్తామని సీఎం అన్నారు. అంతేకాకుండా రాజధాని పరిధిలోని గ్రామ కంఠాల్లో ప్రస్తుతం నివాసం ఉంటూ పట్టాలేని వారికి పట్టాలివ్వాలని వారు కోరగా...ఈ కార్యక్రమాన్ని కూడా త్వరలోనే చేపడతామని సీఎం హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మంత్రులు నారాయణ, అనగాని సత్యప్రసాద్, వంగలపూడి అనిత, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

PRINTED,PUBLISHED AND 0WNED BY B.JAVEED BASHA printed at M/s Aliya Publcation, #7-235-A Maniyar Street, Near Main bazar, Tadipairi - 515411, Anantapuram District , Andhra pradesh Published at M/S Aliya Publications.# 7-235-A. Maniyar Sreet.Near Main bazar. Tadpatri - 515411. Anantapuram District. Andhra pradesh 515411
Editior B.JAVEED BASHA RNI.NO : APTEL/2022/90211 Cell: 8330922220 Email: akshratimes@gmal.com